రాగం: రేవతి

తాళం: ఆది

తప్పులెంచక ఇ(ం)క దరిచేర్చవయ్య
చెప్పనేల నీ చిత్తమయ్య

1. కలిదోషహరణ కర్మవిదారణ
సులభపు నీ దాసులమయ్య
కలిగిన శరణాగత వజ్రపంజర
వలనగు నీమరగువారమయ్య

2. దురితనివారణ దుఃఖవిమోచన
దొరకని నీ భక్తులమయ్య
కరిరాజవరద కరుణాసముద్ర
సరి నినునమ్మిన జంతులమయ్య

3. శ్రీకాంతప్రియ శ్రీవేంకటేశ్వర
కైకొన్న నీ కింకరులమయ్య
మాకేల ఇతరపు మతదైన్యములు
పైకొని వోజేసి పాలించవయ్య